# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 01 - మార్చి - 2024 సంపుటి : 16 | సంచిక : 236 | పేజీలు 10 | వెల : 6/-


## మల్కాజిగిరిలో తేల్చుకుందామా..?

- నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. మీరు సీఎం పదవికి రాజీనామా చేయండి..
- ఇద్దరం ఎంపీ సీటుకు పోటీ చేద్దాం : సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చింది రాజకీయ ప్రేరేపిత నివేదిక అంటూ విమర్శ
- రేవంత్‌రెడ్డికు పదవులన్నీ పేమెంట్ కోటాలో వచ్చాయంటూ ఘాటు వ్యాఖ్యలు
- పలు అంశాలపై పాత్రికేయులతో ఇష్టాగోష్టి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'అక్కడా, ఇక్కడా కాదు.. మీరు మొన్నటి వరకూ ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలోనే తేల్చుకుందాం. నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మీరు కూడా మీ ఎమ్మెల్యే పదవికి, సీఎం పదవికి రాజీనామా చేయండి. ఆ సీటు నుంచి ఇద్దరం లోక్‌సభకు పోటీ చేద్దాం.. ఎవరు గెలుస్తారో చూద్దాం' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీటునైనా గెలిచి చూపించాలంటూ సీఎం బీఆర్‌ఎస్‌నుద్దేశించి ఎద్దేవా చేసిన నేపథ్యంలో కేటీఆర్ ఈ రకమైన సవాల్ విసిరారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన రిపోర్టును ఆయన ఒక రాజకీయ ప్రేరేపిత నివేదకగా అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్రంలోని బీజేపీ సూచనల మేరకు ఇచ్చిన ఆ రిపోర్టుపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎందుకంత విశ్వాసమంటూ ప్రశ్నించారు. ఉత్తమ్‌కు బ్యారేజీకి, రిజర్వాయర్ కు తేడా తెలియదంటూ ఎద్దేవా చేశారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో గందరగోళానికి గురవుతున్నారని విమర్శించారు. ఆ కన్ఫ్యూజన్‌నుంచి బయటపడాలంటూ వారికి సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవనలో కేటీఆర్ పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. శుక్రవారం

మిగతా 8లో..

## టీచర్ కొలువుకు వేళాయె

- 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- పోస్టుల వివరాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి
- 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ... అదేరోజు విధివిధానాలు
- గతంలో దరఖాస్తు చేసుకుంటే మళ్లీ అక్కర్లేదన్న విద్యాశాఖ
- రాష్ట్రవ్యాప్తంగా 11 పరీక్ష కేంద్రాలు..కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానమే
- మే 20 తర్వాత 10 రోజులపాటు ఉండే అవకాశం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామక ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 11,062 టీచర్ పోస్టులతో డీఎస్సీని ప్రకటించింది. గత ప్రభుత్వం 5,089 టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసిన ప్రస్తుత ప్రభుత్వం వాటికి అదనంగా 5,973 పోస్టులను చేరుస్తూ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతోపాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ కేటగిరీలో ఎన్ని పోస్టులు భర్తీ చేయనున్నారనే వివరాలతో కూడిన పోస్టర్‌ను వారు ప్రదర్శించారు. కొత్తగా ప్రకటించిన పోస్టుల్లో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయ నియామకాలు కూడా ఉండటం విశేషం.

### ఈ నెల 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ..

డీఎస్సీ నోటిఫికేషన్‌లో స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ప్రాథమిక విద్యను బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లు, ప్రత్యేక అవసరాలు ఉండే విద్యార్థులకు బోధించే టీచర్లకు సంబంధించిన ఖాళీలను ప్రభుత్వం ప్రకటించింది. అయితే పరీక్షకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 4న విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్య కమిషనర్ దేవసేన ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు నుంచే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ సమయంలో 1.75 లక్షల మంది దరఖాస్తు చేశారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసినప్పటికీ గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తులు పంపాల్సిన అవసరం లేదని విద్యాశాఖ స్పష్టత ఇచ్చింది.

### కంప్యూటర్ ఆధారిత పరీక్ష..

కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) పద్ధతిలోనే డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) పరీక్ష నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 ఆన్‌లైన్ కేంద్రాలను గుర్తించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్,

మిగతా 8లో..

## మోడీ సౌర సైరన్



**న్యూఢిల్లీ :** దేశంలో సౌరవిద్యుత్ ఉత్పత్తితో అనుసంధానం చేస్తూ కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయనుంది. ఈ మేరకు గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయానికి ఆమోదం దక్కింది. ఇళ్ల పై కప్పులపై సౌర యూనిట్ల పథకం ' పిఎం సూర్యఘర్ ః ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని రూ 75,201 కోట్ల వ్యయ అంచనాలతో కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. కోటి కుటుంబాలను ఈ పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు. నిర్ణీత లబ్ధిదారులకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒక్కంటికి రూ 78,000 సబ్సిడీగా ఇస్తారు. అంతేకాకుండా ఈ కోటి కుటుంబాలకు ప్రతి నెలా 300 కోట్ల మేర విద్యుత్‌ను ఉచితంగా వారే వాడుకునే అవకాశం కల్పిస్తారు. ఇదే ఈ సూర్య శక్తి పథకం అసలు ఉద్దేశం. లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపి సారధ్యపు కేంద్ర ప్రభుత్వం పలు వర్గాలను ఆకట్టుకునే రీతిలో ఇతరత్రా కూడా పలు నిర్ణయాలు తీసుకుంది. కాగా ఎన్నికల షెడ్యూల్ ముందు కేంద్ర మంత్రి మండలి ప్రత్యేక సమావేశం మార్చి 3వ తేదీన జరుగుతుంది. దీనికి ముందు గురువారం ఇప్పుడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు ఇతరత్రా కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. కేబినెట్ భేటీ తరువాత కేంద్ర సమాచార ప్రసారాల మంత్రి అనురాగ్ ఠాకూర్ విలేకరుల సమావేశంలో కేబినెట్ నిర్ణయాలను ప్రకటించారు. దేశంలో ఇంధన వనరుల రంగంలో ఇతోధిక స్వయం సమృద్ధికి అనువుగా సౌరశక్తి పథకం ప్రధాని మోడీ ఆలోచనల ఆవిష్కరణ క్రమంలో తీసుకువచ్చినట్లు, దీని లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ వాడకపు అవకాశం కూడా కల్పించినట్లు తెలిపారు. దీని వల్ల దేశంలో సౌర విద్యుత్ విప్లవం తలెత్తడంతో పాటు, సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఇంధన సమృద్ధి దిశలో దేశ పయనంలో నిర్మాణాత్మక భాగస్వాములు అవుతారని వివరించారు. ఫిబ్రవరి 13వ తేదీన ప్రధాని ఈ స్కీంను లాంఛనంగా ఆరంభించిన విషయాన్ని గుర్తు చేశారు.

### పథకం వివరాలు సబ్సిడీ లెక్కలు

ఇప్పుడు అధికారికంగా కోటి కుటుంబాల

మిగతా 8లో..

## ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

- మార్చి 1 నుంచి 9 వరకు రెవెన్యూ సదస్సులు
- కలెక్టర్లకు కీలక బాధ్యతలు అప్పగింత
- 17 మాడ్యూల్స్‌లో ఉన్న 2,45,036 దరఖాస్తులు
- 20 లక్షల ఎకరాల భూ వివాదాలకు పరిష్కారం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు గురువారం భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 1 నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. తహశీల్దార్, ఆర్టీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో రెవెన్యూ కమిటీలు 9 రోజుల్లో పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కరెక్షన్ చేసిన దరఖాస్తుల




వివరాలను డిజిటల్ రూపంలో భద్రపరచాలని సూచించింది. ధరణిని అడ్డం పెట్టుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా నమోదై ఆగిపోయిన అప్లికేషన్లు, ఫొటో మిస్ మ్యాచ్‌లను సత్వరమే పరిష్కరించనుంది. దరఖాస్తుదారునికి ఫోన్, వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారం చేరవేయాలని ఆదేశాల్లో పేర్కొంది. అప్లికేషన్లను క్లియర్ చేసే ముందు ప్రభుత్వ రికార్డులో వాటి వివరాలను తప్పనిసరిగా చెక్ చేయాలని ప్రభుత్వం సూచించింది. మార్చి 9 తర్వాత తిరస్కరణకు గురయిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి అన్ని జిల్లా కలెక్టర్లు సీసీఎల్ఏకు రిపోర్ట్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మెగా రెవెన్యూ సదస్సు ద్వారా 17 రకాల మాడ్యూల్స్‌లో పెండింగ్‌లో ఉన్న 2,45,036 దరఖాస్తులను క్లియర్ చేయనున్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షల ఎకరాల భూ వివాదాలకు పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ వర్గాలు భావిస్తున్నాయి.

## పెట్టుబడులకు రాష్ట్రం అనువైన ప్రాంతం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- భట్టిని కలిసిన సింగపూర్ కాన్సుల్ జనరల్
- రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా సహకారం అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు సంపద, ఉద్యోగాల సృష్టి కర్తలని కొనియాడారు. పెట్టుబడులను ఆహ్వానించడంలో ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గర్‌పాంగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు. పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అన్ని రకాలుగా అనువైన ప్రదేశమని, ఔటర్ రింగ్‌రోడ్డుతోపాటు త్వరలోనే రీజనల్ రింగ్‌రోడ్డు కూడా అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారీగా పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసి, సమగ్ర అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు సింగపూర్ కాన్సుల్ జనరల్‌కు చెప్పారు. ఫార్మా, టెక్స్‌టైల్, ఐటీ క్లస్టర్లు ఏర్పాటు చేసి.. అభివృద్ధి చేయనున్నట్లు భట్టి



పేర్కొన్నారు. మూసీ నది పరీవాహక ప్రాంతం అంతటా కమర్షియల్, పిల్లల పార్కులు, మాల్స్ నిర్మాణం చేసి ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. సింగపూర్ పారిశ్రామికవేత్త లు పెట్టుబడులు పెట్టేందుకు అవసరమైన భూమి, వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాగా, సింగపూర్‌కు చెందిన కొన్ని కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని ఎడ్గర్‌పాంగ్, భట్టి విక్రమార్కకు వివరించారు. పట్టణ ప్రణాళికలో తమకు మంచి పట్టు ఉందని పాంగ్ తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద బ్లండర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గోదావరి నదీజలాలను వినియోగించుకునేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకం తప్పుల తడక అని కేంద్ర ప్రభుత్వ జల్‌శక్తిశాఖ సలహాదారు వెదిరె శ్రీరాం వెల్లడించారు. గురువారం పిఐబిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర జలవనరుల సంఘం (సిడబ్ల్యుసి) అనుమతులు ఇవ్వకుండానే కొన్నింటికి సిడబ్ల్యుసి అనుమతులు ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. గోదావరి నదిపై ఇంతపెద్ద ప్రాజెక్టు నిర్మిస్తున్నప్పుడు కనీసం జిఎస్ఐ రిపోర్టు కూడా తీసుకోకపోవటం అన్నింటికన్నా అతిపెద్ద తప్పిదం అన్నా రు.తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుని నిర్మించి ఉంటే 30వేల కోట్ల ఖర్చుతోనే 16.50లక్షల ఎకరాలకు నీరందివుండేదని సిడబ్ల్యుసి తెలిపిందన్నారు. 2014నాటికే ప్రాణహిత చేవెళ్ల పనులకు అప్పటి ప్రభుత్వం



11,971కోట్లు వ్యయం చేసిందని తెలిపారు. హెడ్‌వర్క్ లేకుండా కాల్వలు తవ్వారన్నారు. తుమ్మడిహెట్టి వద్ద 165 టిఎంసీలు లభ్యత లేదని కేవలం 65 టిఎంసీలే ఉంటాయని సిడబ్ల్యుసి తెలినట్టు బిఆర్ఎస్ ప్రభుత్వం అబద్దం చెప్పిందన్నారు. బ్యారేజిని మేడిగడ్డకు మార్చిందన్నారు. తుమ్మిడిహెట్టివద్ద నిర్మించి వుంటే ఏటా విద్యుత్ చార్జీల కింద రూ.10500 కోట్లు ఆదా అయ్యేవన్నారు.తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్టు 40వేలకోట్లతోనే పూర్తయ్యేదన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 01-03-2024
2

## మెదక్ చర్చి అభివృద్ధికి సహకరించండి



### మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మాంతరావును కోరిన సిఎస్ ఐ చర్చ్ మత గురువులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్


మెదక్ జిల్లా పట్టణ కేంద్రలో వున్నా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ సిస్ఐ చర్చి అభివృద్ధికి సహకరించాలని మెదక్ చర్చి మత గురువుల కమిటీ సభ్యులు ఎం ఎస్ ఎస్ ఓ వ్యవస్థ పకుడు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు గంట సంపత్, జ్ఞాన ప్రసాద్, భోని, జాన్ ప్రాంక్లేస్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు రాగానే కాంగ్రెస్‌కు చక్కెర కర్మాగారం గుర్తుకు వస్తుంది

### కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారు...

### రేవంత్ రెడ్డి, కవిత ఇద్దరు మిత్రులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



చెఱుకు రైతులకు అండగా బిజెపి ఉంటుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలల్లో భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే బోధన్ లో ఉన్న చక్కర కర్మగారం తెరిపించే బాధ్యత నాదేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, కవిత ఇద్దరు మంచి స్నేహితులని ఆరోపించారు. గురువారం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల నిజాం చక్కర కర్మాగారం ఎదుట రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి ఎంపీ అరవింద్ మాట్లాడారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు. 35 ఏళ్లుగా రైతులు పోరాటం చేస్తుంటే ఏర్పాటు కానీ పసుపు బోర్డు నరేంద్ర మోడీ హయాంలో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. రైతులు చెఱుకు పంటను పండిస్తే భారీ దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఇథనాల్ దిగుబడి తగ్గించుకునే దిశగా చెఱుకు కర్మాగారాలు ఉపయోగపడ తాయనే ఉద్దేశ్యంతో నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు. పసుపు బోర్డుకు రైతులు ఉద్యమం చేసినట్టుగా చెఱుకు రైతులు కూడా ఉద్యమం ఉధృతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రైతులు పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా ఉంటున్న జీవన్ రెడ్డి డబ్బు, కుల రాజాకీయాలకు తప్ప ప్రజా సేవకు పనికిరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, విజయ సంకల్ప యాత్ర సహ ఇంచార్జ్ రావుల రామనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ, మండల అధ్యక్షులు బాలరాజు,ప్రవీణ్, మనోహర్, ఇంద్రకరణ్, నాయకులు, కార్మికులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ నూతన కలెక్టర్‌గా రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా లో ఇన్ని రోజులుగా ఆక్టివ్ గా పనిచేసి ప్రజల మనసుల లో మంచి పేరుగా స్థానా న్ని పొందిన కలెక్టర్ రాజర్షి షా స్థానంలో మెదక్ నూతన కలెక్టర్ గా రాహుల్ రాజ్ బాధ్యతలు స్వీకరించరు. ఇక్కడ వున్నా కలెక్టర్ రాజర్షి షా ఆదిలాబాద్ కు ట్రాన్ఫర్ కగా ఆదిలాబాద్ కలెక్టర్ గా పనిచేస్తున్న రాహుల్ రాజ్ మెదక్ జిల్లా కలెక్టర్ గా నియమితులైయరు.

## రామేశ్వర్ పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూరు

బిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో గురువారం గ్రామభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని మాక్స్ కేర్ హాస్పిటల్ సహకారంతో రెడ్డి సంక్షేమ సంఘం రామేశ్వర్ పల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి , సొసైటీ చైర్మన్ నాగర్తి భూమి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగర్తి పోతి రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కందడి లక్ష్మారెడ్డి , ఉపసర్పంచ్ చేపూరి రాజు, విడిసి డైరెక్టర్ నల్ల తిరుపతి రెడ్డి మరియు నాయకులు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



వచ్చేనెల 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి ఆదర్శ్ తెలిపారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో పల్స్ పోలియో పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అవార్డు


టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్




భిక్కనూరు మండలంలోని రాగట్లపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి హేమంత్ రెడ్డి హైదరాబాదు లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో ఎం.ఏ తెలుగులో గోల్డ్ మెడల్ అవార్డును రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తి కి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు స్నేహితులుహర్షం వ్యక్తం చేశారు

## నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు నిరుప యోగంగా మారాయి. గత ప్రభుత్వం నిరుపేదల కోసం 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిం చారు. వాటిని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. లబ్ధి దారులను ఎంపిక చేసినప్పటికీ వారికి ఇప్పటివరకు వాటిని కేటాయించ లేదు తక్షణమే నిరుపేదలకు కేటాయిం చాలని కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ఖండేరాయ మహాదేవుని మహోత్సవ వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని శ్రీ ఖండేరాయ మహాదేవుని 21వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తజన సంద్రోహంతో ఆలయంకు భక్తులు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగు పూలతో డెకరేషన్ చేసి అలంకరించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ మహోత్సవ వేడుకల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో ఆలయం నుండి కండెరాయ మాండాలమ్మను ఊరేగింపుగా ఎదుర్కొని తీసుకొచ్చారు. భక్తజనం నడుమ ఖండేరాయ ం మాండలమ్మ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపతో ఆశీస్సులు పొంది పులకించిపోయారు. విడిసి ఆధ్వర్యంలో అధికారులకు, ఉద్యోగులకు ప్రసాదం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను విడిసి ఆధ్వర్యంలో పూర్తి ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున దుకాణాలు వెలిసాయి. యువతీ యువకులతో పిల్లలతో షాపులు అన్ని కిటకిటలాడాయి. రాత్రి ఒగ్గు కథ కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీడిసి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బిఎస్సి నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ బిఎస్సి నర్సింగ్ కాలేజీ అనుబంధ వసతి గృహాన్ని గురువారం పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. హాస్టల్ లో అందుతున్న భోజన వసతి, ఇతర సౌకర్యాలపై విద్యార్థినులను అడిగి తెలుసుకు నారు .అనంతరం నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీ నూతన భవనాన్ని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఆయన వెంట బీఎస్సీ నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థుల తోపాటు బారాస నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.



## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి నియోజక వర్గం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభం చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి నియోజక వర్గం. లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామంలో రోడ్డు వ్యవస్థ బాగాలేదని ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి గ్రామ అభివృధి నిధులు నుండి నిధులు మంజూరు చేశారు. అందులో భాగంగా గురువారం ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో ప్రారంభించారు. ఎన్నో సంవత్సారాలుగా ఉన్న రోడ్ సమస్యను తిర్చినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల్కంపేట్ గ్రామ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు యం.డి సాజీత్ ఖాన్, గ్రామ పంచాయతి కార్యదర్శి అశ్వక్, స్థానిక యం.పి.టీ.సి సభ్యులు వెంకటి, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ వసిమ్, శివయ్య, నారాయణ, అజయ్ గౌడ్, నవీద్ చంద్రయ్య, సతీష్, యం.సిద్దయ్య, యాదగిరి, టీ.శ్రీనివాస్, డి. శ్రీనివాస్, ప్రభాకర్, బి.కుమార్, పి. దుర్గాపతి, కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిషీక్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్/మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంలో గల చిల్డ్రన్స్ రిషీక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సైన్స్ ఎక్సభిషేషన్ కార్యక్రమం జరపడం జరిగింది ఇందులో స్కూల్ స్టూడెంట్స్ తమ విజ్ఞానని ప్రదర్శించారు వారు తయారు చేసిన సైన్స్ పరికరాలు అందరిని అక్కర్శించాయి ముఖ్యంగా వాటర్ పొల్యూషన్ సేవ్ ఎరత్ వాయర్ సైకిల్ ఫస్ట్ ఎయిడ్ వివిధ రకాల కళలను పరికరాలను ప్రదర్శించారు. స్కూల్ ప్రిన్సిపాల్ స్వామీ వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ డే సందర్భంగా పిల్లలో వున్నా జ్ఞానాని పెంపోందించవచ్చని సమాజం పట్ల ప్రకృతి పట్ల ఈ కాలంలో పెరిగిన టెక్నికల్ విషయాలు ఇంటర్ నెట్ యుగంలో దేశం ఏవిదంగా ముందుకు పోతుందో దానికి అనుకూలంగా అందరు సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం పిల్లల తల్లీ దండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన కాదేపురం గంగన్న

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా ఎన్నికైన కే. శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న హైదరాబాద్ లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలోని ఆయా పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గంగన్న పేర్కొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
29-02-2024
3

# వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. ఆర్టీసీ డ్రైవర్ పరిస్థితి విషమం..

**పదిమంది గాయాలు.. బి టి ఎస్ చౌరస్తా వద్ద హైవే పైన ఘటన**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



డివైడర్ మధ్యన ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్ ను వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో బస్ డ్రైవర్ తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. మరో పదిమంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బి టి ఎస్ చౌరస్తా లోని 44వ జాతీయ రహదారి పైన గురువారం సాయంత్రం జరిగింది. హైదరాబాదు నుంచి నిర్మల్ వెళ్తున్న ఆర్టీసీ లగ్జరీ బస్సు జిఎంఆర్ సమస్త కు చెందిన వాటర్ ట్యాంకర్ ని వెనకాల నుంచి వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్ తో పాటు అందులో ప్రయాణిస్తున్న 45 మందిలో పదిమంది గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్ ను చికిత్స నిమిత్తం వెంటనే అంబులెన్స్ లో కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో ఆర్టీసీ లగ్జరీ బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ విషయం తెలిసిన వెంటనే సిఐ .సంపత్ కుమార్, ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ప్రాథమిక చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించగా అందులో ఉన్న ప్రయాణికులను వేరే బస్సులో ఎక్కించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తండ్రి ఒడిలో చిన్నారి.. పరీక్ష హాల్లో తల్లి...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని తడకౌల్ శివారులోని గురుకుల పాఠశాలలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు ఇబ్రహీం పేట్ గ్రామానికి చెందిన ఆత్కూరి శివకుమార్ తన భార్య లక్ష్మి పరీక్షకు హాజరు కాగా భర్త పరీక్ష కేంద్రం బయట చంటి బిడ్డను తన ఒడిలో కూర్చోబెట్టుకొని ఆడించారు. చదువుపట్ల ఆ దంపతులకు ఉన్న శ్రద్ధ పలువురిని ఆశ్చర్యాన్ని గురిచేసింది.

# అంగరంగ వైభోవంగా శ్రీవారి చక్రస్నానము, పల్లకి సేవ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మామిడి పల్లిగ్రామ శివారులో గుత్ప ఎక్స్ రోడు వద్దగల శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ అపురూప వెంకటరశ్వ స్వామి దేవాలయం, పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భముగా, గురువారం, వేదపండితుల వేదమంత్రాలతో శ్రీ అపురూప వెంకటేశ్వరస్వామీ చక్ర స్నానము, పల్లకి సేవ చూడముచ్చటగా, కనుల పండుగగా, వైభోవంగా ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు శాంతిపాఠం,వేదాది విన్నపములు, ద్వారతోరణ, ద్వజకుంభఆరాధన, మూర్తికుంభ ఆరాధన, పంచసుక్త హెూమం,శ్రీ లక్ష్మి మారాయణఇష్టి, పంచాసుక్త హెూమం మహాపూర్ణహుతి, నివేదన మూర్తికుంభ ఉద్వాసన, బలిహరణ చక్రస్నానం మంగళ శాసనం జరిపారు.. సాయంత్రం 5- 30 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర, శ్రీ పుష్పయాగం, పల్లకి సేవ, దేవతో ద్వజ అవరోహన, సప్తావరణము, శయనోతదావము, (ఏకాంతసేవ)మంగళా శాసనం, మహాదాశీర్వచనం ఋత్విక్ సన్మానం అనే కార్యక్రమాలు ఘనంగా జరిపారు. కార్యక్రమములో ఆలయకమిటి చైర్మెన్ అమృతలతరెడ్డి,కమిటీ సభ్యులు నెల్లుట్ల రమాదేవి, వి ప్రభాదేవి, చిన్నమ్మ, తార చౌదరి, సుజాత,వసంత, నరేందర్ రెడ్డి,నరహరి, లలిత,మంజుల, కవిత,అరుంధతి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,8 విడిసి సభ్యులు, వార్డు మెంబర్లు, యువతి యువకులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ, శ్రీవారి ప్రసాదం, అన్నదానం నిర్వహించారు.కార్యాక్రమానికి విచ్చేసిన భక్తజనప్రజలు ఆలయాప్రాంగణములో వెలసిన దుకాణల సముదాయములో. తినుబండారాలు, పిల్లలకు ఆటవస్తువులు కొని ఇంటిముఖం పట్టారు.

# పిట్టలా రాలిపోతున్న గురుకుల, కేజీబీవీ, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు పేరుకే సంక్షేమం అంతా సంక్షోభమే..!

**"బుక్కెడు బువ్వకోసం"అమ్మ ఓడిని విడిచి ఆస్పత్రుల పాలు అవుతున్న విద్యార్థులు...**

**గురుకుల,కేజీబీవీ,సంక్షేమ హాస్టలల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి**

**(ఏ.ఐ.ఎస్.బీ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే "గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, కేజీవీబీ హాస్టళ్ల నిర్వహణ చాలా అద్వానంగా తయరయ్యయాని,విద్యార్థులకూ కనీస రక్షణ కరువైందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టలల్లో విద్యార్థులకూ జ్వరాలు వచ్చిన వారి ఆరోగ్యాలు బాగాలేకున్నా కనీసం పట్టించుకునే వారే దిక్కులేరాని,వారు తినే అన్నంలోపురుగులు,బొద్దింకలు,బల్లులు,కప్పలు రోజుకో హాస్టళ్ళల్లో వస్తున్నా సంఘటనలు చూస్తూనే ఉన్నామని ఆయన అన్నారు.సరిపడా గదులు,నీరు, బాత్రూంలు లేకపోవడం,ఉన్న వాటిని ప్రతి రోజు శుభ్రం చేయకపోవడం వలన విద్యార్థులు చాలా అవస్థలకుగురవుతున్నారని డెంగ్యూ,మలేరియా,టైఫాడ్ జ్వరాలు వస్తే కనీసం ట్యాబ్లేట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులు ఈ తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఫూడ్ పాయిజాన్ అయ్యి హాస్పిటలల్లోకి విద్యార్థులు చేరితే మళ్ళీ తిరిగి హాస్టళ్ళల్లోకి వస్తారా రారా అనే భయందోళనలలో విద్యార్థుల తల్లి,తండ్రులు ఉన్నారని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హాస్టలల్లో ఉండే విద్యార్థులు పిట్టలా రాలిపోతున్నారని,మరణ మృదంగాలుగా,చావు డప్పుల మోతలుగా అయితునాయని, బుక్కెడు బువ్వకోసం అమ్మ ఓడిని విడిచి హాస్టలల్లో ఉండి ఆస్పత్రుల పాలు అవుతున్న కనీసం స్పందించని రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన అన్నారు.గత నేలలో గురుకుల హాస్టళ్ళల్లో ఐదుగురు విద్యార్థులు చనిపోయిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితులల్లో లేదు...అంటే "పేద మధ్యతరగతి విద్యార్థుల ప్రాణాలు అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వనికి కొద్దిగా అయినా పట్టింపులేదూ అనే విషయాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము ఈ సమస్యలనూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారించి చనిపోయిన విద్యార్థుల తల్లీ,తండ్రుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు. లేనియెడల తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపిన టి.ఎన్.ఎస్.ఎఫ్. నాయకులు పుట్ట భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి జిల్లాల్లో బాగంగా రుద్రూర్ లో వ్యవసాయ డిగ్రీ కళాశాలను ఏర్పాటు కి ప్రతిపాదనలు పంపిందుకు మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు కి అలాగే బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ రవీందర్ రెడ్డి కిపుట్ట భాస్కర్( బాన్సువాడ డిపిట్ ఎమ్మెల్యే) తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్( టి. ఎన్. ఎస్. ఎఫ్.) విద్యార్థి సంఘం తరపున, అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల తరపున ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తున్నాను అలాగే కామారెడ్డి జిల్లాలో ఎక్కడో ఒకచోట వెటర్నటి కళాశాలను కూడా ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి ని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు అయిన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమచంద్ర, ఎమ్మార్వో మహేందర్, అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్రావాహనని డీ కొట్టిన బోలేరో వాహనం -ఒక్కరు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మనోహరాబాద్ -మెదక్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్ళాకల్ వద్ద 44వ జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కళ్ళకాలో నివాసము వుండే. మాచారెడ్డి కి చెందిన జీడిపల్లి సత్యనారాయణ రెడ్డి వయసు (69) సత్యనారాయణ రెడ్డి హైదరాబాద్ నుండీ ద్విచక్ర వాహనాంపై వస్తుండగా బోలేరో వాహనం వెంకనుండి డీ కొట్టగా వెంటనే ద్విచక్ర వాహనం పైన వున్నా సత్యనారాయణ అక్కడికి అక్కడే మృత్తి చెందాడు మృతదేహం మొత్తం చెల్లచెదురుగా కావడంతో స్థానికులు వెంటనే స్థానిక పోలీస్ లకు సమాచారం అందించడంతో అక్కడ వున్నా పోలీస్ సిబ్బ %శీ%ది అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసు కొని స్థానిక ఎస్ ఐ కరుణాకర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృత్యుని కుటుంబావివరాలు ఇక్క పూర్తిగా తెలియవలసివుంది

# టిఆర్ఎస్ పార్టీకి జలక్ ఇచ్చిన కౌన్సిలర్లు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపాలిటీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు ప్రముఖ వ్యాపారవేత మొహ రి ల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి నివాసంలో 14వ వార్డ్ కౌన్సిలర్ నార్ల నందకిషోర్ గుప్తా, రెండవ వార్డ్ కౌన్సిలర్ జరుకుల మోతిలాల్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త మొహరిల్ శ్రీనివాస తో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకుని విద్యార్థినిలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని తాడుకోల్ గ్రామ శివారులోని బాలికల గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రానికి గురువారం విద్యార్థులు సమయానికి చేరుకోకపోవడంతో అధికారులు పరీక్ష కేంద్రంలోని అనుమతించలేదు. పరీక్ష రాసే పరిస్థితి లేకపోవడంతో ఇద్దరు విద్యార్థులు పరీక్ష కేంద్రం నుండి నిరాశతో తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. పరీక్ష సమయాలలో సమయపాలన పాటించకుంటే ఇలాగే నష్టపోవాల్సి వస్తుందని విషయాన్ని ఇకముందు ఆయన విద్యార్థులు గమనించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు పలువురు సూచిస్తున్నారు.

# బ్యాంక్ అధికారులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త -సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలోని శ్రీ ఖండేరాయ మహాదేవాలయ 21వ వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేనేజర్ అశోక్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షపతి, ఉస్నయ్య, క్యాషియర్ లకు వి డి సి ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు

# వజ్జపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే 10 లక్షల అభివృద్ధి నిధులతో బీసీ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించారు. రోడ్డు బాగాలేదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సిసి రోడ్డు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా ఉన్న ఈ రోడ్ల సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదే చిన్నన్న వడ్డే గంగాధర్, కాట్యాడ కమలాకర్ రావు, తూర్పు గణేష్ రావు, కాట్యాడ హరీష్ రావు, కాట్యాడ ప్రభాకర్ రావు, లింగాల సాయిలు, కాట్యాడ శ్యామ్ రావు, శ్రీనివాస్ గౌడ్, గైని సాయిలు, కాట్యాడ చిన్న పర్వతరావు, లింగాల సాయికుమార్ , గాండ్ల బాలరాజు, కాట్యాడ పండరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

బిబిపేట మండల కేంద్రంలో గల ఇంద్ర నగర్ కాలనీలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం కింద మంజూరైన పదిలక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్ గురువారం ప్రారంభించారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజల అదృష్టం మేరకే పని చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూమా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సాయినాథ్, కాంగ్రెస్ నాయకులు సలీం, అరుణ్,



మహేష్, బాబా, ఫక్రుద్దీన్, నీరజ, లక్ష్మి, పరశురాములు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
01-03-2024


# వచ్చే ఎన్నికల్లో 400కు పైగా సీట్లు గెలుచుకుంటాం

**కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రహదారుల నిర్మాణంతో వ్యాపార అభివృద్ధి**

**భారతదేశం మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళిక**

**పసుపు రైతులకు మంచి రోజులు**

**ఎంపీ ధర్మపురి అరవింద్**

**ప్రజలంతా మోడీ వైపే.. మోడీ అభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలే మెచ్చు కుంటున్నాయి.**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఎంపీ ధర్మపురి అరవింద్

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రహదారుల నిర్మాణంతో వ్యాపార అభివృద్ధి జరిగి భారతదేశం మరింత బలోపేతం అవుతుందని, దేశ భవిష్యత్తును మార్చేది, ప్రగతి పదంలో నిపిపేది, బీజేపీ యేనని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ ఘడ్కరి అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలో నిర్వహించిన విజయ సంకల్ప ముగింపు యాత్రలో భాగంగా నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన సభా కార్యక్రమానికి నితీష్ ఘడ్కరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో 400కు పైగా సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజా సంక్షేమం కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అమెరికాకు దీటుగా తెలంగాణలో రోడ్లు తీర్చిదిద్దుతామని తెలిపారు. రవాణా సౌకర్యాలు మెరుగు పడినప్పుడే వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందుతా యన్నారు. కాంగ్రెస్ పాలనలో అనేక గ్రామాలు అద్వాన్నంగా తయారయ్యాయన్నారు. రోడ్లు, తాగు నీరు సౌకర్యాలు లేక ప్రజలు పట్టణాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సర్కారు ఆసుపత్రులలో సౌకర్యాలు లేక అందుబాటులో అనేక గ్రామాలు ఖాళీ అయ్యాయని వాపోయారు. కాంగ్రెస్ హయాంలో రైతుల పరిస్థితి బాగా లేదన్నారు. 25 శాతం నుంచి 30 శాతం వరకు ప్రజలు పల్లెలను విడిచి పట్టణాలకు వలస వెళ్లారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేయలేదని ఆరోపించారు. గతంలో ప్రధానిగా ఉన్న అటల్ బిహారీ వాజ్ హాయంలో రోడ్ల నిర్మాణాల కోసం ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చామనీ గుర్తు చేశారు. విమానాలకు ఇంధనం అందించే సత్తా మన రైతుల్లో ఉ ందన్నారు. రైతులకు ఆర్థిక చేయూతనిచ్చి వారిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల ఆత్మ హత్యలు ఆపేందుకు, రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో సాగవుతున్న పసుపు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతోందని తెలిపారు. తెలంగాణలోనూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమావ్యక్తం చేశారు.

### కేంద్ర ప్రభుత్వ కృషితోనే పసుపు ధర పెరిగింది...

15 ఏళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితో పసుపు క్వింటాలుకు రూ. 15 వేలకు వచ్చిందని, పసుపు రైతులకు మంచిరోజులు వచ్చాయని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. నితిన్ ఘడ్కరీ లాంటి నాయకులు చాలా అరుదుగా ఉ ంటారని, ఒక పని మీద వెళితే అప్పటికప్పుడు స్పందించి పరిష్కారం చేస్తారని అన్నారు. ఈ జిల్లా పసుపు పంట చాలా ప్రత్యేకమని 15 ఏళ్ల తర్వాత పసువు క్వింటాకు రూ. 15 వేల ధర వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రూ.6 వేలు మాత్రమే పలికేదన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రధాని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిజాం షుగర్ ఫ్యాక్టరీని రాజకీయంగా వాడుకుంటోందన్నారు. ఐడిఓసిలో హెలిపాడ్ వద్ద మంత్రి నితిన్ ఘట్కారిని ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా పాత కలెక్టరేట్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, యెండల లక్ష్మి నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంగా రెడ్డి, బిజెపి నాయకులు, కార్య కర్తలు, ప్రజా ప్రతినిధులు, పోలింగ్ బూత్ స్థాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం మల్లుపేట ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంచాల రమేష్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. తోటి మిత్రుడు మృతి చెందడంతో సదాశివనగర్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయన కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మండల అధ్యక్షుడు రఘునాథరావు, నర్సింలు, దేవి సింగ్, నర్సాగౌడ్, కిషన్, షాలు, ఏపీవో మధు, టీ.ఎ సంతోష్ , కైలాస్, రమేష్, అంజలి, వనిత, బాల్రెడ్డి ,నాగరాజుతదితరులు ఉన్నారు

## ఘనంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో నిర్మించిన నూతన మండపంలో గురువారం నవగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. నిర్వహించిన పూజా కార్యక్రమంలో బ్రహ్మశ్రీ వేదమూర్తులైన నెట్టూరి వామన అవధాని సుహస్తాల చేత యంత్ర స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్, మహేష్ జోషి కేదార్, కార్యనిర్వాహణాధికారి రవీందర్ గుప్తా, రాములు. విగ్రహ దాతలు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని చావిడి వద్ద నూతనంగా నిర్మించిన నడి ఊర్ల హనుమాన్ ఆలయంలో శివ పంచాయాతన హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్దలతో,వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ప్రతిష్ట వేడుకలల్లో మొదటి రోజు గురువారం గణపతి పూజ, పున్యఃవచనం, యాగశాల ప్రవేశం, మంటప పూజ, అగ్ని మథనం, మూల మంత్రం, హవనములు, అగ్ని ఉ తారణం, జల ఆధివాసం, మహా హారతి పూజా కార్యక్రమాలను చేపట్టారు. బాసర వేద పండితులు శ్రవుతి మురళీధర్ శర్మ, శివాలయం ప్రధానార్చకులు గణేష్ శర్మ ల వేద మంత్రోచ్చారణాల నడుమ పలువురు దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రానికి చెందిన పిట్టెల్ రమేష్ గురువారం అకస్మికంగా చనిపోవడం జరిగింది. అంత్యక్రియలు నిర్వహించడం కోసం బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దె రాజేశ్వర్ 5000 రూపాయలను తన వంతుగా ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందించి తన ఉదారతను చాటుకున్నారు.

## ప్రమాదవషాత్తు వాగులోపడి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండలంలోని చిక్లి గ్రామ పెద్దవాగులో,ప్రమాదవశాత్తు వాగులో పడి సుమారు 55 సంవత్సరాల వయసుగల వృద్ధుడు మృతి చెందాడు.స్థానికుల వివరాల ప్రకారం,వల్లాబాపూర్ గ్రామానికి చెందిన గొల్ల గంగారంగా గుర్తించారు. మృతుడి భార్య 10 సంవత్సరాల క్రితం మృతి చెందింది.తన కొడుకు వేరే గ్రామంలో ఇల్లరికం వెళ్లిపోయాడు. కూతురుకు మతిస్థిమితం, యున్నందున కుటుంబంలో గంగారం తన కూతురే ఉండేవారు. గంగారం మనస్థాపంతో ప్రతినిత్యం తాగేవాడు. ఇదే తరుణంలో గంగారం తాగుడికి బానిస అయ్యాడు. తాగిన మైకంలో వాగు వద్దకు వెల్లి, ప్రమాదవశాత్తు కాలుజారి పాడినట్టు స్థానిక పోలీసులు గుర్తించారు. మృతుని మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీస్ సిబ్బంది తెలిపారు.


## అంగరంగ వైభవంగా శ్రీ మార్కండేయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా శతాధిక ప్రతిష్టాపనాచార్యులు చౌట్ పల్లి గంగాప్రసాద్ దీక్షితులు పౌరోహిత్యంలో స్థాపిత దేవతా హెూమములు, శయ్యాదివాసము,గర్త న్యాసము, దాత న్యాసము, బీజ న్యాసము శ్రీచక్ర కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీచక్ర కుంకుమార్చనలో వందలాదిగా సుహాసినులు పాల్గొని పూజలు చేశారు. జిల్లా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ప్రధాన క్రతువైన మార్కండేయ విగ్రహ రాజగోపుర ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు ఉదయం 4 గంటల నుంచి జరుగుతాయని భక్తులు తరలిరావాలని నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య కోరారు. జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, నగర పద్మశాలి సంఘం బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్య,దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ చైర్మెన్ లక్కవత్రి దేవదాస్, రాపెల్లి గురుచరణ్, ఏజి రామస్వామి, గుడ్ల భూమేశ్వర్, బల్ల లక్ష్మిబాయి, కొండ గంగాచరణ్, చింతల గంగాదాస్, భీమర్తి సురేందర్, పెంటి రాజు బూస శ్రీనివాస్, జె. సత్యపాల్, తుమ్మ నాగభూషణం, అంకం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీకి స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి జిల్లా ఉ న్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మంత్రి గురువారం మధ్యాహ్నం 3.50 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఫ్లవర్ బొకేలు అందించి సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర మంత్రి పాత కలెక్టరేట్ మైదానంలో జరిగే సభలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

## మార్చ్ 1 నుండీ మార్చ్ 31 వరకు 30 (ఏ )యాక్ట్ అమలు

**మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి**

**తన పరధిలోని అన్ని పోలీస్ అధికారులకు సూచనలు**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా లోని పట్టణ కేంద్రంలో మెదక్ జిల్లా లో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మార్చ్ 1 నుండీ మార్చ్ 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30,30 (ఏ ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటందని దీని ప్రకారం పోలీస్ అధికారుల అనుమతి లేకుండా జిల్లా లో ప్రజా పార్టీ లు ప్రజలు ధర్నాలు రాస్తారోకలు నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు

## ఎస్ఆర్ఎన్కె డిగ్రీ కళాశాల ఆవరణలో ఓటర్ అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల కేంద్రంలోని శ్రీరామ్ నారాయణ్ ఖేడియ డిగ్రీ కళాశాలలో నెహ్రు యూవ కేంద్రం , సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో గురువారం ఓటర్ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాన్సువాడ డిప్యూటీ తాసీల్దార్ రాచప్ప హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 18 సం పూర్తయిన యువతి, యువకులు వెంటనే ఓటర్ కార్డును నమోదు చేసుకోవాలి అని, ప్రజాస్వామ్యన్నీ కాపాడే హక్కు ఒక్క ఓటుకు మాత్రమే ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సునీల్ రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలో గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారి శాతం తక్కువగా ఉంది. చదువు కొని వారుఅందరు ఓటు వేస్తున్నారు కానీ చదువుకున్నవారు మాత్రం ఆ రోజును హాలిడే ట్రిప్పుకోసం వినియోగిస్తు,న్నారు . నేటి పరిస్థితి లో చదుకున్నవారికి ఎక్కువగా ఓటు హక్కు పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలి అన్నారు.వజ్రాయుధం లాంటి ఓటు హక్కును కొందరు చిన్న చిన్న ప్రలోబలకు లొంగిపోయి 5సం రాజకీయ నాయకులకు బానిస్సలుగా మారుతున్నారు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య న్నీ ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,శ్రీదేవి కృష్ణ,విట్ఠల్ అధికసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.



TIMES OF VARTHA (01-03-24)R_times of varha main (13-2).qxd 3/1/2024 5:49 AM Page 5



# నా జీవితం..ప్రజా సేవకే..అంకితం..!

**ఉన్నత చదువులు అభ్యసించి...ప్రజా సేవకై రాజకీయ క్షేత్రంలోకి**

**మహబూబాబాద్ పార్లమెంట్ లో బీజేపీ కాషాయ జెండా ఎగరేస్తా..**

**నేటి రాజకీయాల్లో యువత ముఖ్య పాత్ర పోషించాలి.**

**అవినీతి లేని సమాజమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం**


**మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో పరుగులు పెడుతోంది**

**బీజేపీ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మహబూబాబాద్ పార్లమెంట్ నుంచి బరిలో ఉంటా..!**

**బీజేపీ నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





రాజకీయాల్లోకి రావాలంటే తల పండిపోయి.. వృద్ధాప్యం దరి దాపుల్లో ఉన్న ఉద్దండులు కానవసరం లేదు.. కాసింత సేవాగుణం.. తాను పుట్టిన నేలకి సేవ చేయాలనే సంకల్పం ఉంటే చాలు అంటున్నారు ప్రస్తుత భారతీయ జనతా పార్టీ యువ నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్..పూర్వపు వరంగల్ జిల్లాలో పుట్టి పెరిగి ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపెడ లో నివాసం ఉంటూ ఉన్నత విద్యలు అభ్యసించి కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని సైతం కాదాని మరెన్నో ఉద్యోగ అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినా లెక్క చేయక చదివిన చదువు,అవకాశాలను వదిలి లక్షల్లో జీతాలను కాదని తనకు జన్మనిచ్చిన నెలకు ఏమైనా చేయాలనే సంకల్పంతో పాటు.. అవినీతి లేని పాలన అందించాలని రాజకీయాల్లోకి వచ్చానంటూ.. మహబూబాబాద్ పార్లిమెంట్ స్థానానికి తనవైపే బీజేపీ పెద్దలు ఉన్నారని పార్టీ టికెట్ సైతం తనకే వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఉంటానని యువ నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ అంటున్నారు.నిత్యం పల్లెల్లో గిరిజన తండాల్లో ప్రతి ఒక్కరి గడప గడపకు వెళ్తూ కష్టం వచ్చిన ప్రతి గుండెకు భరోసా కల్పిస్తూ నేనున్నాను అంటూ ముందుకు సాగుతున్నారు.ఈ రోజుల్లో చిన్నపాటి చదువు చదివిన కూడా మంచి జీతంతో ఉద్యోగాలు చేయాలని భావించే యువత ఉన్న నేటి తరుణం లో.. తమ ప్రాంతానికి సేవ చేయాలని సంకల్పంతో.. 2018 నవంబర్ లో డోర్నకల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరుపున తల పండిన రాజకీయ ఉద్దండులపై బరిలోకి దిగి ప్రాత్యర్థులకు ముచ్చెమటలు పట్టించిన గుగులోత్ లక్ష్మణ్ నాయక్ ఆనాడు ఓటమి చెందినా సరే అలుపెగక నేటి వరకు ప్రజా క్షేత్రంలో తనవంతు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారు. తాను పుట్టిన ప్రాంతానికి ఏమైనా చేయాలనే ఉద్దేశ్యంతో అతి చిన్న వయస్సులోనే రాజకీయాల్లో తన వంతు మార్క్ సృష్టిస్తూ వివిధ ప్రాంతాల్లో మెరుపు పర్యటనలు, ఓదార్పులు, శుభకార్యాలకు వెళ్తూ జనాల్లో మమేకం అవుతున్నారు. చిన్నప్పటి నుంచి బాగా చదువుకొని తమ ప్రాంతానికి ఉపయోగపడే విధంగా ఏదైనా చేయాలని కోరిక ఉండేదని.. చదువుకుంటూనే విద్యార్థి దశలోనే ఏబీవీపీ లాం టి విద్యార్థి సంఘాల్లో పనిచేస్తూ ఎన్నో జాతీయ ఉద్యమాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు సొంతం. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ చదువుకున్న యువత ప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలని పిలుపునిచ్చారు.దేశం కోసం ధర్మం కోసం అవినీతి లేని సమాజాన్ని స్థాపించేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహ బూబాబాద్ పార్లమెంట్ లో గెలుపొందటం ఖాయమని అన్నారు. దేశంలోనే కాక తెలంగాణా రాష్ట్రంలో ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగిరే రోజు వస్తుందని ప్రస్తుత ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వివరించారు,

## బదిలీపై వెళ్తున్న అధికారిని ఘనంగా సన్మానించిన 108 ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా క్లస్టర్ 108,102,1962 సర్వీసుల ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ బదిలీపై రంగారెడ్డి జిల్లాకు వెళ్ళుతున్నందున జిల్లా 108,102 ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా నిజమాబాద్ జిల్లా క్లస్టర్ లో అత్యవసర సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన సేవలు అందించడంలో ప్రతిక్షణం ఉద్యోగులను సమన్వయ పరుస్తూ ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని వెలికితీసి పరస్పర సహకారంతో అత్యవసర సేవల్లో నిజామాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండేలా కృషి చేసారు అని ఉద్యోగులు ఆయనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా అధికారులు, ఈ ఎం ఈ లు విజేందర్, మధు చారి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్, 108 జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, కోశాధికారి బానేశ్, ఉపాధ్యక్షుడు దినేష్, సంయుక్త కార్యదర్శి సదానంద్,102 ఉద్యోగులు నవీన్, నరేష్, రాము, ఉద్యోగులు, ఆనంద్, రాజయ్య, నరేందర్, నాగేంద్ర, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అభిషేకం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహా కుంభాభిషేకం పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, నగర మేయర్ దండు నీతూ కిరణ్ పాల్గొని అమ్మవారికి దర్శించుకున్నారు. నగరంలోని కోటగలీల గల శ్రీ భక్త మార్కండేయ సహిత శివపంచాయతన నవగ్రహ దేవాలయ త్రితల రాజగోపుర కలశ జీవధ్వజ ప్రాణప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, సత్యప్రకాశ్, సూదం రవిచందర్, దండు చంద్రశేఖర్, ముఛ్కూర్ నవీన్, తడ్కల్ శ్రీను, పాల్తి రవి కుమార్, కొవూరి జగన్, చిదురా శ్రీనివాస్, కసుబ సంపత్, గర్పల్లి ప్రవీణ్, పద్మశాలి సంఘం నగర అధ్యక్షుడు నర్సయ్య, సెక్రటరీ ఎనగందుల మురళి, కార్పొరేటర్ ధర్మపురి, సాయి, సత్యపాల్, బిల్లా మహేష్, నీలగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్యారమ్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్‌గా సంతోష్ కుమార్

**గ్రాస్ రూట్ నుంచి క్రీడాకారులను ఎంపిక చేస్తా**

**రాష్ట్ర క్యారమ్స్ సంఘం అధ్యక్షుడు క్యాతం సంతోష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన క్యాతం సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ క్యారం అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లా క్యారం అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సంతోష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా, మదన్ రాజ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంతోష్ కుమార్ నగరంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్, గత ఐదు దశాబ్దాలకు పైగా తెలంగాణ రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షునిగా వ్యవహరించిన బి. కే. హరనాథ్ నుంచి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర బాధ్యులు అధ్యక్షునిగా తనపై ఉంచిన నమ్మకాన్ని సక్రమంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లా, తెలంగాణ రాష్ట్ర క్యారం క్రీడాకారుల క్రీడాభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. క్యారం క్రీడల్లో క్రీడాకారులు రాణించే విధంగా గ్రాస్ రూట్ నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి వారిలో దాగి ఉన్నా ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎంపిక సందర్భంగా జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి భూమారెడ్డి, ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి, జిల్లా కమిటీ సంఘం ప్రధాన కార్యదర్శి అంధ్యల లింగయ్య, సాయగౌడ్, సుబ్బారావు జిల్లా పేటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు టీ. విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, టి జి పేట అధ్యక్షుడు గోపిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ఖాన్, ప్రశాంత్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సంతోష్ కుమార్ ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన రెవెన్యూ ఉద్యోగుల సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కేంద్రమంత్రి నితిన్ గట్కరిని మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర రోడ్డు ప్రమాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరి నిజామాబాద్ జిల్లా కేంద్రాలలో నిర్వహించిన ఓ పార్టీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్. రమన్ రెడ్డి తో పాటు కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ తదితరులు మంత్రికి ఫ్లవర్ బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా రెవరెండ్ వి. జెకర్యా ఆనంద్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు బిషప్ ఎం. జాన్సన్ ఎలక్షన్ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ వి. జెకర్యా ఆనంద్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడిగా రెవరెండ్ జెకర్యా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా రెవరెండ్ సిహెచ్ డేనియల్, కోశాధికారిగా రెవరెండ్ సి.హెచ్. జాన్ బన్యన్, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా శామ్యూల్, ఉపాధ్యక్షులు అమోస్, హనోక్, మాణిక్యాల శ్రీనివాస్, విన్సెంట్, జానా రమేష్, ఆనంద్ పాల్, అసోసియేట్ అధ్యక్షుడు గా ఎలీషా, ఇశ్రాయేల్, ఉప కార్యదర్శిలు పాస్టర్ సువార్త రాజు, సుధీర్, పబ్లిసిటీ సెక్రటరీగా రవీందర్, కరుణాకర్, రవి ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దినకర్, రాజు, ఉమెన్స్ సెక్రటరీ సిస్టర్ రేచల్ సజిని, సిస్టర్ షారోన్ రాణి లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి కరములచే మార్కండేయ ప్రాణ ప్రతిష్ట

**కళ్యాణాన్ని వీక్షించిన మాజీ ఎమ్మెల్యే వీరవత్రి అనిల్, డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి**

**మార్కండేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మేయర్ నీతూ కిరణ్**

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తజనం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో గురువారం శ్రీ భక్త మార్కండేయ విగ్రహం, రాజగోపుర ప్రాణప్రతిష్టాపణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఐదు రోజులుగా ప్రతిష్టాపణ ఉత్సవాలు జరుగుతుండగా చివరి రోజు గురువారం హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి కరకమలములచే మార్కండేయ ప్రాణప్రతిష్ట జరిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే దృక్ బలి, దిగ్ బలిహరణము, నేత్రోన్మిలనము, మహాపూర్ణాహతి, కుంబ సంప్రోక్షణ, శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి శాంతి కల్యాణం కార్యక్రమాలు నిర్వహించారు. శతాదిప్రతిష్టాపనాచార్యులు చౌట్ పల్లి గంగాప్రసాద్ దీక్షితులు పౌరోహిత్యంలో జరిగిన పార్వతీ రాజరాజేశ్వర స్వామి శాంతి కల్యాణంలో మంగిరాములు మహారాజ్, ఇప్పకాయల హరిదాస్ స్వామి, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డితో పాటు పెద్దయెత్తున భక్తులు పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, మేయర్ దండు నీతూకిరణ్ తదితర ప్రముఖులు మార్కండేయ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. నగర పద్మశాలి సంఘం ఆద్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, నగర పద్మశాలి సంఘం బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ ఛైర్మెన్ లక్కవత్రి దేవదాస్, రాపెల్లి గురుచరణ్, ఏజి రామస్వామి, గుడ్ల భూమేశ్వర్, బల్ల లక్ష్మిబాయి, కొండ గంగాచరణ్,చింతల గంగాదాస్, భీమర్తి సురేందర్, పెంటి రాజుబూస శ్రీనివాస్, జె. సత్యపాల్, తుమ్మ నాగభూషణం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 5 సైకిళ్ల పంపిణీ




**మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాజేందర్ చేతుల మీదుగా అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వెల్జాన్ ప్రాజెక్టు పేరుతో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి సహకారంతో ఐదు సైకిళ్లను రోటరీ క్లబ్ జేమ్స్ నిజామబాద్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఉచితంగా ఐదు సైకిళ్లను పంపిణీ చేశారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో గల అభ్యాస స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి నిజామాబాద్ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి. రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రోటరీ జేమ్స్ చేస్తున్న సేవ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నయని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టి తమ ఆకాంక్షతోపాటు తల్లిదండ్రుల ఆకాంక్షలను కూడా నెరవేర్చాలని ఆయన సూచించారు. రోటరీ సేవలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్నాయని అన్నారు. విద్యార్థినులు ఈ సైకిల్ లను జాగ్రత్తగా వినియోగించుకోవాలని చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఎగ్జామ్స్ అధ్యక్షుడు భూలోకం విజయ్ కాంత్ రావు మాట్లాడుతూ రోటరీ జేమ్స్ వారికి ఐదు సైకిళ్లు అందజేసిన రోటరీ క్లబ్ హైదరాబాద్ నార్త్ వారికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ఈ సైకిల్ అందజేయడం ఎంతో ఆనందదాయకం అన్నారు. క్లబ్ సేవలను సమాజంలో మరింత ముందుకు తీసుకెళ్తావా అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బంగారు వీర బ్రహ్మం, కోశాధికారి అనంత కులకర్ణి, ప్రాజెక్టు చైర్మన్ రాజశేఖర్, సభ్యులు సూర్య ప్రకాష్, రంజిత్ ఠాగూర్, పద్మ శ్రీనివాస్, గౌరి శంకర్, సుజన్ రెడ్డి, వేములవాడ దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్, శ్రీ లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్ ల చేతుల మీదుగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో శివ లింగం,నందీశ్వర విగ్రహాల ప్రతిష్ట చేశారు. జంగమ కులస్తుల ఆరాధ్యదైవం శివుని ఆలయాన్ని కులస్తు లందరు కలిసి నిర్మించుకోవడం అభినందనీయమని కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్, శ్రీ ల్ లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్లు అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పద్మ ముత్తెన్న,జంగం రాజయ్య,మాజీ సర్పంచ్ కోలా ఇంద్రకరణ్,జంగం వినోద్ కుమార్,జంగం సురేష్, నిరడి రవికుమార్, జక్కు సాయన్న,గ్రామ పెద్దలు,శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిపాలించారు

### ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – మోతె



కోదాడ మోతె గురువారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వపరి పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంచు కున్న ఉపాధ్యాయ, అధికార రాజకీయ శాఖలను సమర్థవంతంగా ఒక్కరోజు పాలనలో తాము ఎంచుకున్న రంగాల ను నిర్వర్తించడంలో ప్రతిభ కన పరుస్తూ విద్యను బోధించడం అందరిని కనివిందు చేసింది. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలే కాకుండా రాజకీయ ప్రముఖులుగా, ప్రభుత్వ అధికారులుగా, తోటి విద్యార్థులు ఆకట్టుకునే విధంగా విద్యాశాఖ మంత్రిగా కె.యశ్వంత్, ఎమ్మెల్యేగా ఎన్.ఆశ్చర్య, కలెక్టర్ గా ఎన్. నిరీక్షణ, డీఈఓ గా సిఎచ్. మనోజ్, హెడ్మాస్టర్ గా ఎ. అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని చదువుకున్న స్కూలుకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీధర్ రెడ్డి, ఎన్. వెంకన్న, జి. రమేష్, ఎన్. శ్రీను, ఎన్. శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో 90శాతం బొగ్గు ఉత్పత్తి

### ఏరియా జిఎం ఏ మనోహర్




టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలో ఫిబ్రవరి మాసంలో 90శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం గురించి వివరించారు. ఫిబ్రవరి మాసంలో ఏరియాలోని కేకే 5 గని 104శాతం, కాసీపేట గని 33శాతం, కాసిపేట-2 గని 34శాతం, శాంతిఖని గని 20శాతం,కేకే ఓసిపి 97శాతం, ఆర్కే ఓసిపి 117శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు. ఫిబ్రవరి నెలలో భూగర్భ గనుల ద్వారా కేవలం 40శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 107శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియా ఉత్పత్తి లక్ష్యంలో ఫిబ్రవరి మాసం వరకు 90శాతం లక్ష్యాన్ని సాధించామని వివరించారు. ఫిబ్రవరి మాసంలో 2.91లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా, 68రేకులతో 2.76లక్షల టన్నుల బొగ్గును రైలు మార్గం గుండా రవాణా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి నెలలో 0.16లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం గుండా రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి మాసంలో 31.15లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని వెలికితీయడం జరిగిందన్నారు. ఏరియాలోని ఆర్కేపి ఓసిపి,కేకే 5 గనులు ఫిబ్రవరి మాసంలో 100శాతానికి పైగా బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, ఆయా గనుల అధికారులకు, సూపర్వైజర్లకు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఏరియాలో మిగిలిన గనులు సైతం ఉత్పత్తిలో పుంజుకొని, తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించి, ఏరియాను ప్రగతి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఏరియాలో భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయన్నారు. ఏరియాలో ఉత్పత్తి లక్ష్యసాధన మరింత మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, సంస్థ ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి వ్యాప్తంగా ఫిబ్రవరి మాసంలో కొత్తగూడెం, ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3, ఆడ్రియాల, శ్రీరాంపూర్ ఏరియాలు 100శాతానికి పైగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయని తెలిపారు. అదేవిధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆర్జీ 3, బెల్లంపల్లి ఏరియాలు 100 శాతానికి పైగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులకు అడ్డాగా ప్రభుత్వ భవనం





నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలో గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టిన కస్తూరిబా గాంధీ పాఠశాల భవనం కోర్టు ఆదేశాల నేపథ్యంలో నిర్మాణ దశలోనే ఆగిపోవడంతో మందు బాబులకు అడ్డాగా మారిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మాణానికి అడ్డంకులు తొలగించి భవన నిర్మాణం పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### నిఘా ఏర్పాటు చేయాలి..

**నవీన్ మాచర్ల, బీజేపీ మహబూబాబాద్ జిల్లా**

నిర్మాణ దశలో ఆగిపోయిన కస్తూరిబా గాంధీ పాఠశాల భవనాన్ని పూర్తి స్థాయిలో వినియోగం లోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. రాత్రి వేళల్లో పోలీసులు నిఘా ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్మిస్తున్న భవనాల్లో మరియూ ఇతర బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాను,

# పల్స్ పోలియో పై శిక్షణా కార్యక్రమం

### మండల వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రకాష్

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



ఈనెల మూడవ తేదీన ఆదివారం నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసినట్లు చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రకాష్ తెలిపారు. గురువారం చంద్రుగొండ రైతు వేదికలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై ఏఎన్ఎం లకు అలాగే అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ గుర్రం జగదీశ్వరరావు, ఎంపీడీవో బి అశోక్, పాల్గొని పల్స్ పోలియోపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ.. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఐదు సంవత్సరాలు లోపు 2, 550 మంది పిల్లలు ఉన్నారని. ఈ పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా బెండలపాడు అటవీ ప్రాంతంలోని ఎర్రబోడులో మైగ్రేషన్ పీపుల్స్, ఉన్నారని వారికి కూడా పల్స్ పోలియో నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి మూడవ తేదీ ఆదివారం, సోమవారం, మంగళవారం, మూడు రోజులు ఈ పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటిరోజు అన్ని బూతుల్లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, రెండు మూడు రోజుల్లో డోర్ టు డోర్ తిరిగి వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, జిల్లా కో ఆప్షన్ రసూలు, పీహెచ్ఎన్ చంద్రకళ, హెచ్.పీ పద్మ, హెల్త్ సూపర్వైజర్ ఇమామ్, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహశీల్దార్ చంద్రశేఖర్, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తెలిపారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి,పౌర హక్కులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. హక్కులు ఎలా వినియోగించుకోవాలని వివరిస్తూ, దళితుల భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రతి దళిత బిడ్డ చదువుకోవాలని, చదువుకుంటేనే సమాజంలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉండోచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది,మాజీ గ్రామ సర్పంచ్ ఓడ్నాల కొమరయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకై షీ టీం

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:



మహిళ రక్షణకు, వారి భద్రతకే షీ టీంలు పని చేస్తుందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళా, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం నిర్వహణ ఇంచార్జ్ ఎస్ఐ హేమ,హాస్టల్ ఇంచార్జ్ ఎస్ డబ్ల్యూ సంధ్యారాణి, చీఫ్ లీగల్ అడ్వైజర్ లాయర్ ఎండి సందాని,చీఫ్ లీగల్ అసిస్టెంట్ సబ్బాని సదయ్య, బ్లూ కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్న అయ్యన్నపాలెం వాసి

టైమ్స్ అఫ్ వార్త – చంద్రుగొండ



అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన బూరుగు ముత్తయ్య, సావిత్రిల, కుమారుడు బూరుగు శ్రీనివాస్ భౌతిక శాస్త్రంలో ప్రత్యేకంగా పేరు తెచ్చుకున్నాడు. ఇతని ప్రతిభను గుర్తించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం అతనికి డాక్టరెట్ అందజేసింది. ఈయన ఓ.యు భౌతిక శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ పి. హిమబిందు పర్యవేక్షణ లో ఎఫెక్ట్ ఆఫ్ బిస్మత్ ఆక్సైడ్/ లెడ్ ఆక్సైడ్ / అల్యూమినియం ఆక్సైడ్ ఆన్ ఫిజికల్, ఆప్టికల్, స్ట్రక్చరల్ అండ్ షీల్డింగ్ ప్రాపర్టీస్ ఆఫ్ జింక్ కాడ్మియం బోరేట్ గ్లాసెస్ అనే అంశం పై పరిశోధన పూర్తి చేశారు. శ్రీనివాస్ పదవ తరగతి వరకు చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, డిగ్రీ మరియు పీజీ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పూర్తిచేసిన పిదప, 2008 లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూనియర్ అధ్యాపకుడిగా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొంది, 2013లో డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యునిగా పదోన్నతి ద్వారా, శ్రీ రామ చంద్ర ప్రభుత్వ కళాశాల, కొత్తగూడెంలో నియమించబడ్డారు, ప్రస్తుతం కాకతీయ ప్రభుత్వ కళాశాల హన్మకొండలో పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన శ్రీనివాస్ ను కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, చిన్ననాటి మిత్రులు, ఉపాధ్యాయులు, సహ అధ్యాపకులు మరియు కళాశాల ప్రిన్సిపల్ అబినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన కొండా గోపి..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం టూ బోనకల్ ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు గుంటలు గుంటలుగా ఏర్పడిన రోడ్డు వలన ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాల పాలయ్యాడు. అటువైపుగా వెళుతున్న చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కొండా గోపి గాయాల పాలైన యువకుని దగ్గరుండి అంబులెన్స్ ఎక్కించి ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించి, చింతకాని మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగులు మీరా కి సమాచారం అందించడం జరిగింది. గాయాలు పాలైన యువకుడు విజయవాడ నుండి ఖమ్మం కు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. వారి తల్లిదండ్రులు మరొక ద్విచక్ర వాహనంపై ముందు వెళ్తుండగా, కొడుకు మరొక ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై కొండా గోపి స్పందిస్తూ ఈ సమస్యపై పలు విధాలుగా ఎన్నోసార్లు గత ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని, ఇలాంటి ప్రమాదాలు ఇంకా ఎన్నో చూడాల్సి వస్తుందని ఇకనైనా అధికారులు స్పందించి త్వరగా ప్యాచి వర్క్ లు కాకుండా, 4లైన్లు వేయాలని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
01-03-2024



## గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని,ఇతర దీర్ఘ కాలిక సమస్యల పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు అప్పారావు ఆధ్వర్యంలో చింతకాని మండల యండిఓ,యంపిఓ గార్లను కలిసి వినతి పత్రం సమర్పించగా సానుకూలంగా స్పందిస్తూ తమ పరిధిలోని సమస్యలను వీలయినంత త్వరగా పరిష్కరిస్తామని,విధాన పరమైన సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పడిశాల.గోపి, సీతారాములు,బాషా సాహెబ్,చెరుకుపల్లి.కొండలు, సైదులు,మండల కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భహాటం.ఫణిరాజు లు పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని మేడారం నార్లపూర్ గ్రామాలలో బుధవారం ఫైలేరియా(భోదకాలు) వ్యాధి నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత లు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించగా, వైద్య సిబ్బంది రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల నుండి రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, ఉకరెరియా బ్యాంక్రాఫ్టీ క్రిమి దోమ కాటువలన ఫైలేరియా వ్యాధి వస్తుందని, రాత్రిపూట మాత్రమే వ్యాధికారక క్రిమి రక్తంలోకి ప్రవేశిస్తుందని వివరించారు. అందుకోసమే రాత్రిపూటనే రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య సిబ్బందిని 6 టీంలుగా విభజించి, 300 మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సిహెచ్ఓ కే గంగాధర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది శిరీష్, శ్యాంసుందర్, శ్యాంబాబు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి సహకరించండి

**పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ ప్రజలు ఇంటి పన్నులు,నీటి కొళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, ఎంక్రోచ్మెంట్ పన్నులు, ఇతర పన్నుల బకాయిలు సకాలంలో చెల్లించి, పట్టణాభివృద్ధికి సహకరించగలరని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నివాస గృహాలకు సంబంధించి ఇంటి పన్ను బకాయిలు ఉన్నవారికి 90శాతం వడ్డీ రాయితీ కల్పించిందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ మార్చి 31 లోపు తమ పన్నులు చెల్లించాలని కోరారు. లేని యెడల రాష్ట్ర మున్సిపల్ చట్టం 2019 ప్రకారం ఆస్తులను జప్తు చేయడం తోపాటు నీటి కొళాయిని తొలగించడం జరుగుతుందని తెలిపారు.

## లచ్చగూడెంలో సీ.సీ రోడ్లకు శంకుస్థాపన.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీ.ఎం ద్వారా మంజూరైన 19 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య లచ్చగూడెం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవింద రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు,ఆవుల నాగేశ్వరరావు, గొడుగు రమేష్, మాజీ వార్డు సభ్యులు కృష్ణవేణి,సావిత్రి ,మాధవరావు గ్రామ సభ్యులు వంకాయల పాటి వెంకటేశ్వర్లు, శ్రీరాముల నాగేశ్వరరావు, జంపాని లక్ష్మయ్య,కొప్పెర రాంబాబు, కన్నెబోయిన రామారావు, లింగనబోయిన రామకృష్ణ,వాడపల్లి రమేష్,అప్పన రామచంద్రయ్య, మేకపోతుల శివ. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సొంత బలంతోనే ఏకగ్రీవంగా గెలిచాం..

- బిఆర్ఎస్ కౌన్సిలర్లు వర్గ పోరుతో సతమత..
- చైర్మన్ పదవికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి పరోక్షంగా ముగ్గురి బిఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు
- బిజెపిని విమర్శిస్తే సహించేది లేదు
- చారిత్రాత్మక భువనగిరి పట్టణాన్ని అగ్రగామిగా అభివృద్ధి పరుస్తాం
- మాయ దశరథ భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త, యాదాద్రి

భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు జరిగిన విశ్వాస పరీక్షలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సొంత బలం తో వైస్ చైర్మన్ పదవిని గెలుచుకుందని, మరెవ్వరి మద్దతుతో గెలుచుకోలేదని వైస్ చైర్మన్ గా ఎన్నికైన బిజెపి అభ్యర్థి మాయ దశరథ తెలిపారు. బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే బిఆర్ఎస్ పార్టీ వర్గ పోరుతో కొట్టి మిట్టాడంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఓటమిపాలైన విషయం తెలిసిందేనని ఆయన గుర్తు చేశారు. తదనంతరం టిఆర్ఎస్ పార్టీ చెందిన చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య లను దించేందుకు రాజకీయాలకు అతీతంగా 31 మంది కౌన్సిలర్లు గతం లో జిల్లా కలెక్టర్ కు నోటీస్ ఇవ్వడంతో వారు పదవి చ్యూతులైన విషయం తెలిసిందేనని ఆయన గుర్తు చేశారు. తదనంతరం రాష్ట్ర ఎన్నిక కమిషన్ ఆదేశాల మేరకు బుధ వారం భువనగిరి మునిసిపల్ సమావేశ మందిరంలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల ఎంపిక కోసం ఎన్నికల అధికారి నిర్వహించబడిన విశ్వాస పరీక్షలో వైస్ చైర్మన్ పదవి కోసం జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తమసొంత బలంతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు పోటీ పడిందన్న విషయాన్ని గుర్తు చేశారు. వైస్ చైర్మన్ పదవికి ఎవరు పోటీ పడకపోవడంతో తాను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు జీర్ణించుకోలేక పోతున్నారని మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ నిశితంగా విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కౌన్సిలర్ లు విశ్వాస పరీక్ష సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు వైస్ చైర్మన్ పదవికి ఎందుకు బరిలో వారి అభ్యర్థిని ఉంచలేకపోయారని, ఆడ లేక మద్దెల అడ్డం అన్న చందాన బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఉన్నదన్నారు. విమర్శలు విధానపరంగా ఉండాలే తప్ప బిజెపి పార్టీ ని విమర్శిస్తే భవిష్యత్తు లో సహించేది లేదని మాయ దశరథ హెచ్చరించారు. భాగ్యనగరానికి సమీపంలో ఉన్న చారిత్రాత్మక భువనగిరి పట్టణాన్ని అగ్రగామిగా అభివృద్ధి పరిచేందుకు తన వంతు దోహదపడతానని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ హామీ ఇచ్చారు. అవసరమైతే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తో భువనగిరి మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. భువనగిరి పట్టణంలో కలిగి ఉన్న ఏకైక రహదారిని గతం లో 100 ఫీట్ల వెడల్పులో నిర్మించిన రోడ్డులో పాదచరులకు, వాహనదారులకు అసౌకర్యం కలిగే విధంగా ఎవరైనా మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో భారతీ య జనతా పార్టీ సీనియర్ నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ కవిత నరసింహ చారి, రత్నపురం బలరాం, సీనియర్ నాయకులు చందా మహేందర్ గుప్తా, బి ఎల్ ఎన్ గౌడ్, ఉదయగిరి విజయకుమార్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మరణించిన గొర్రెలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

**జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో జనార్ధన్ రెడ్డి అనే రైతు మంగళవారం రాత్రి 110 గొర్రెలను కుక్కలు మందలో పడి అన్నిటినీ చంపేసినాయి ఈరోజు జిఎం పిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య తూర్పు గూడెం గ్రామంలో చనిపోయి గొర్రెలను పరిశీలించి బాధలో ఉన్న నష్టపోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి చనిపోయిన గొర్రెలకు విలువ సుమారు 10 లక్షల రూపాయలు ఉంటుంది ఒకేసారి 110 గొర్రెలు కుక్కల దాడిలో చనిపోవడం వల్ల ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వ ఉన్నత అధికారులు పరిశీలన చేసి తక్షణమే నష్టపరిహారం చెల్లించవలసిందిగా జిఎంపిఎస్ డిమాండ్ చేస్తా ఉంది మన రాష్ట్రంలో కుక్కలకు పిల్లలకు పక్షులకు ఇన్సూరెన్స్ ఉంది కానీ గొర్రెలకు మేకలకు పశువులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించకపోవడం శోచనీయం పిడుగులు పడి కుక్కల దాడిలో యాక్సిడెంట్లకు అనేక గొర్రెలు చనిపోయి వృత్తిదారులు వీధిన పడే పరిస్థితి ఉన్నది గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలని జి.ఎం.పి.ఎస్ ఆధ్వర్యంలో అనేక దఫాలు గా అధికారుల దృష్టికి తీసుకు పోయినాము కానీ అధికారులు గొల్ల కురుమల పట్ల చవితి తల్లి ప్రేమ చూపుతున్నారు. ఈరోజు తూర్పు గూడెం గ్రామంలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య తిరుమలగిరి మండల అధ్యక్షులు కదారి లింగయ్య వీరబోయిన రాములు కొమ్మ లింగయ్య శీను తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు కుర్చీలు ,టేబుల్ వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదివేల రూపాయలు విలువ చేసే కుర్చీలు, టేబుల్‌నీ మందడపు భద్రమ్మ- అప్పారావు (లేటు) కుమార్తె సమత కుమారుడు చైతన్యలు తమ తండ్రి అప్పారావు జ్ఞాపకార్థం వితరణ చేశారు ఈ సందర్భంగా భద్రమ్మ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలకు సహాయం చేయడం ఆనందంగా ఉ ందన్నారు. పాఠశాలలో పిల్లలు క్రమశిక్షణతో చక్కగా చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తీసు కురావాలని కోరారు. వీరు సోదరుడు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పారుపల్లి నరసింహారావు 1500 రూపాయల విలువ చేసే ఎలక్ట్రికల్ బెల్ ను బహుకరించారు. నరసింహారావు గారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ,ఉన్నతమైన అర్హతలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండి ఒత్తిడి లేని విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని కోరారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లూరి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ పెద్దలు అందించే సహాయ సహకారాలతో కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూగులోత్ రామకృష్ణ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు

**- ఆలయంలో స్వామివారికి శాంతి కళ్యాణం**

టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ





అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం 18వ వార్షికోత్సవ వేడుకలు గురువారం దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాఘ పంచమిని పునస్కరించుకొని స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మండపారాధన, వాస్తు పూజ, రుద్రహోమం, అనంతరం స్వామివారికి శాంతి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన కంభంపాటి శ్రీనివాసరావు, సౌజన్య, దంపతులు అమ్మవారికి రూ లక్ష 11,500 రూపాయలు విలువచేసే బంగారపు మంగళసూత్రాన్ని కానుక రూపంలో అందజేశారు. అలాగే భక్తులందరికీ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ ఈవో దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వంలోని రహస్యాలను ఛేదించేది విజ్ఞాన శాస్త్రము మాత్రమే

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



విశ్వంలో దాగి ఉన్న ఎన్నో అంతు చిక్కని రహస్యాలు మానవుడు తన మేధస్సుకు పదును పెట్టి విజ్ఞాన శాస్త్రం ద్వార నేడు చేదించగలుగుతున్నాడని దిల్సుఖ్నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. ఫిబ్రవరి 28 సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య పాఠశాల హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ లో ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్ ను తిలకించి ఆయన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సైన్స్ ఆవిర్భావానికి ముందు మానవ నాగరికత నెమ్మదిగా అభివృద్ధి చెందిందని, ఎందరో శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితంగా ఆవిష్కరణలు ఆవిష్కృతమయ్యాయి అన్నారు.మానవ నాగరికత దినదిన అభివృద్ధి చెంది సుఖ జీవితానికి బాటలు వేసుకున్నారన్నారు. అనంతరం మర్రిగూడ ఎం జె ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జబ్బర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందితే ప్రజల్లో నాటుకుపోయిన మూఢ విశ్వాసాలు తగ్గుముఖం పట్టి ఆరోగ్య భారతావనిని నిర్మించవచ్చునన్నారు. విద్యార్థి దశ నుండి సైన్స్ పై విద్యార్థులు ప్రయోగాలు చేయడం ద్వారా భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి నూతన ఆవిష్కరణలు చేపట్టవచ్చు అన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు లో కాస్ట్ నో వేస్ట్ పద్ధతిలో ప్రయోగాలు రూపొందించి సందర్శకులను ఆశ్చర్యానికి గురి చేశారు. అతి తక్కువ ఖర్చుతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు తెచ్చుకొని ధర్మకోల్ అట్టముక్కలతో కొన్ని వ్యర్థ ప్లాస్టిక్ వస్తువులతో తయారుచేసిన ప్రయోగాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రవి, జితేందర్,శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా హయత్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ కిరణ్మయి,వైస్ ప్రిన్సిపాల్ శ్వేత,డీన్ మోహన్, ఇన్చార్జి ఉమాకాంత్,ఏవో శేఖర్, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు ప్రత్యర్థిగా నేనే బరిలో దిగుతా:ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్**: రేవంత్ రెడ్డికి సవాల్ విసిరే స్థాయి కెటిఆర్‌కు లేదని, తాను కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి బరిలో దిగుతానని, సిరిసిల్లలో రాజీనామా చేసి కెటిఆర్ మల్కాజిగిరి లేదా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానంటే తాను కూడా ఆయన ప్రత్యర్థిగా పోటీకి సిద్ధమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్‌కు సవాల్ విసిరారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న కాంగ్రెస్ పార్టీ తరుపున తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వస్తానని, ఎవరివైపు న్యాయం ఉంది, ఎవరిని గెలిపించాలన్నది ప్రజలు నిర్ణయిస్తారని కెటిఆర్ ఈ విషయాన్ని తెలుసుకోవాలని బల్మూరి వెంకట్ అన్నారు. సంస్కారం గురించి కెటిఆర్ మాట్లాడుతుంటే నవ్వు వస్తుందని వెంకట్ ఎద్దేవా చేశారు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు సమాజం మొత్తం చూసిందని ఆయన ఎద్దేవా చేశారు. శాసనసభలో కూడా కెసిఆర్ ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే ఎంత ఎగతాళిగా మాట్లాడారో ప్రజలు గమనించారన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
01-03-2024


## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పుల



దేవరుప్పుల మండలం,సీతారాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కందుల భాస్కర్-గీతల కుమారుడు కందుల సతీష్-శ్రీహిత రిసెప్షన్ మండలకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో జరుగగా ఆ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సీతారాం పురం గ్రామ పార్టీ అధ్యక్షుడు వరికల రతన్,ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు సజ్జన్ నాయక్,మాసంపల్లి మహేందర్,దావెర అనిల్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల రవీందర్ రెడ్డి,పులిపంపుల భాస్కర్,వడ్ల కొండ ప్రశాంత్,గొరోజు చారి, చింత నిఖిల్, ఉప్పుల ప్రకాష్,కొంగరి ఉమేష్, పత్తేపురపు శేఖర్,చింత శ్రీకాంత్,కదరి అంజయ్య,శ్రీను,ధరవత్ రవీందర్ నాయక్,ధరావత్ బీకోజి, రాము నాయక్, సీతారాం పురం యూత్ అధ్యక్షుడు పైండ్ల అనీల్, బస్వ నర్సయ్య, చీమల బీరయ్య, వీరయ్య, యాకన్న, నవీన్, రాములు, జహంగీర్, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్


టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 1న అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమాన్ని నిర్వహించబడును. జిల్లాలో ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు కమిటీ మరియు మండల గ్రామ కమిటీలు టౌన్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని మాదిగ అమరుల త్యాగాలను స్మరిపించుకుంటూ నివాళులర్పించవలసిందిగా కోరుకుంటున్నాను. ఉద్యమ నమస్కారాలతో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ.

## ఐనవోలు బీజేవైఎం మండల అధ్యక్షునిగా కల్లెపు విజయ్


టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం బిజెవైఎం మండల అధ్యక్షునిగా కల్లెపు విజయ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో బిజెవైఎం మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని తెలిపారు. సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, మీ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను యువత గుర్తించి, ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఐనవోలు మండలం నుండి జిల్లాలోనే అధిక మెజారిటీని అందిస్తానన్నారు. ఈ బిజెవైఎం అధ్యక్ష పదవికి సంహరించిన మండల అధ్యక్షుడు అడ్డగట్ల రాజేంద్రప్రసాద్ కి, నియోజకవర్గం కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి కి, పంతిని ముద్దుబిడ్డ మాజీ నియోజకవర్గ కన్వీనర్, బీజేపీ నాయకులు అర్చనపెల్లి శ్రీరాం, భూపాల్ (కన్నయ్య)కి హనుమకొండ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బిజెవైఎం అధ్యక్ష పదవికి సహకరించిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఉసురు తీసిన ఒక్క నిమిషం నిబంధన!

**ఆదిలాబాద్**: ఇంటర్ పరీక్షల్లో ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించని ప్రభుత్వ నిబంధన ఒక విద్యార్థి బలన్మరణానికి దారితీసింది. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా , జైనాథ్ మండలం, మాంగూర్ల గ్రామానికి చెందిన టేకం శివకుమార్ (19) అనే ఇంటర్ విద్యార్థి బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పరీక్ష రాయడానికి మూడు నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు. అయితే, అధికారులు పరీక్ష కేంద్రంలోకి



అతనిని అనుమతించలేదు. దీంతో మనస్థాపానికి గురైన శివకుమార్ సాత్నాల ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలంలోనే సూసైడ్ నోట్, విద్యార్థి చేతి గడియారం, పెన్ను లభించాయి. తండ్రికి రాసిన సూసైడ్ నోట్ పలువురిని కంటతడి పెట్టించింది. 'నాన్నా.. నన్ను క్షమించండి మీరు నా కోసం ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. కానీ నేను మొదటిసారి పరీక్షకు హాజరు కాలేకపోయాను. జీవితంలో ఇంతటి బాధతను ఎప్పుడూ చూడలేదు. నన్ను క్షమించండి నాన్న' అంటూ సూసైడ్ నోట్ రాసి, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, మూడు నిమిషాలు పరీక్ష కేంద్రానికి వెళ్లడంతో లోపలికి అనుమతించని అధికారులే విద్యార్థి మృతికి కారకులని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు.

## హయత్ నగర్‌లో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభించిన దేవిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ లో ప్రముఖ సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ ను గురువారం ప్రముఖ సిని నటి ఆశికారంగనాథ్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యతతో కూడిన వస్త్రాలను అందించేందుకు సిఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లో ని భాగ్యలత వద్ద ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ అవకాశాన్ని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత చందన మోహన్ రావు, మనసురాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొసనం



ధనలక్ష్మి వెంకటరెడ్డి, బిజెపి పార్టీ యువ నాయకులు



పాండాల శ్రీధర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల వెంకటేష్,సీఎంఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డీఈ పై కేసు నమోదు చేయాలి

### జర్నలిస్టుల డిమాండ్

- నాగరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన
- 48 గంటల్లో న్యాయం చేయకపోతే ఉద్యమం ఉద్ధృతం
- "చెరువు" పై సమగ్ర దర్యాప్తు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



విలేఖర్లను దూషించి , దాడులకు ప్రేరేపించిన ఇరిగేషన్ శాఖ డీ.ఈ పిచ్చయ్యపై తక్షణమే కేసు నమోదు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మీడియాపై దాడులకు నిరసనగా గురువారం నాగారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ నాగారం మండలంలో జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. వర్ధమాన్ కోట గ్రామంలోని పెద్దిన్ చెరువు పరిశీలన సందర్భంగా ఇరిగేషన్ డీ. ఈ పిచ్చయ్య వ్యవహరించిన తీరు అనుమానాలకు తావిస్తోంద న్నారు. విచారణ పూర్తి కాకుండానే కాంట్రాక్టరుకు వత్తాసు పలుకుతూ విలేఖర్లను కించపరచడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ ఎస్టేట్‌గా తమకు కూడా ప్రజాస్వామ్య పరిరక్షణలో నిర్దిష్ట బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. నిస్వార్థంతో అహర్నిశలూ సమాజంలో బాధితుల పక్షాన నిలిచే తమపైనే దాడులు జరుగుతుంటే సామాన్యుడికి రక్షణ ఏదని ప్రశ్నించారు. ఏది వాస్తవ వార్త..!? ఏది సమాజ హితం ..!? అనే అంశాలపై తమకు పూర్తి అవగాహన ఉందని , దానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే అధికారులే విలేకర్ల పై దాడులను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేయడం హేయమన్నారు. ఇదే అలుసుగా ఆసాంఘిక శక్తులు ప్రజా ఆస్తులు, ప్రాణాలతో చెలగాటమాడే ప్రమాదం ఉందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిన్నటి రోజున డీ.ఈ పిచ్చయ్య పై చేసిన ఫిర్యాదును ప్రస్తావించి ,కేసు నమోదుకు డిమాండ్ చేశారు. అలాగే మొత్తం వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు జరిపించి డీ.ఈ పై చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమార్కులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు జర్నలిస్టులను బెదిరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.48 గంటల్లో న్యాయ విచారణ చేపట్టకపోతే జిల్లా కలెక్టర్ ను కలిసి అనంతరం రాష్ట్ర స్థాయి ఆందోళనకు సిద్ధం అవుతామని జర్నలిస్టులు హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ ఆస్తుల ,సామాన్యుల మనుగడ కోసం రాజీ లేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దాడులు , బెదిరింపులతో తమను అడ్డుకోలేరని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కొడవకంటి వెంకన్న ఎల్మ కంటి నరేష్ వంగూరి అంజయ్య పోర్ల మహేందర్ నీరటి జోసెఫ్ బట్టు అంజనేయులు గుండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో తేల్చుకుందామా..?

మొదటి పేజీ తరువాయి)..

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మేడిగడ్డ పర్యటన, పలు అంశాల్లో విచారణలు చేపడతామంటూ ప్రభుత్వ ప్రకటనలు, పార్లమెంటు ఎన్నికలు తదితరాంశాలపై ఆయన ఈ సందర్భంగా ముచ్చటించారు. సీఎం రేవంత్‌కు నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేయాలనీ, మహిళలకు ఆర్థిక సాయం కింద నెలకు రూ.2,500 ఇవ్వాలనీ, ఇతర హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్లను కించపరిచే విధంగా సీఎం మాట్లాడటం శోచనీయమన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించకూడదా..? అని ప్రశ్నించారు. 'నేనే సీఎం, నేనే సీఎంగా ఉంటా' అంటూ రేవంత్ మాట్లాడుతుండటాన్నిబట్టి ఆయనకు ఆత్మనూన్యత భావం (ఇన్‌ఫియారిటీ కాంప్లెక్స్) ఉందని అర్థమవు తోందని వ్యాఖ్యానించారు. ఆయన క్యాబినెట్‌లోని వారిపై ఆయనకే నమ్మకం లేదంటూ ఎద్దేవా చేశారు. తనను, తన పదవులనుద్దేశించి రేవంత్ 'మేనేజ్ మెంట్' కోటా అంటూ మాట్లాడటాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా తప్పుబట్టారు. 'నాది మేనేజ్‌మెంట్ కోటా అయితే, మీ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకలది ఏ కోటా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు పీసీసీ అధ్యక్ష పదవితోపాటు సీఎం పదవి కూడా 'పేమెంట్' కోటాలోనే వచ్చిందని ఘాటుగా విమర్శించారు. ఆ కోటాలో పదవులు తెచ్చుకున్నందుకు రేవంత్, ఢిల్లీకి పేమెంట్లు చేయాలి, కప్పం కట్టాలి, బ్యాగులు మోయాలంటూ విమర్శించారు. ఆ డబ్బుల కోసం బిల్డర్లను, వ్యాపారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ తతంగంలో భాగంగానే హైదరాబాద్‌లో భవన నిర్మా ణాలకు అనుమతులివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని బిల్డింగులకు అనుమతులిచ్చారు..? ఎన్నింటిని ఆపేశారో తెలపాలంటూ డిమాండ్ చేశారు. రేవంత్ సర్కార్ వేధింపులు భరించలేక త్వరలోనే రాష్ట్రంలోని బిల్డర్లు, వ్యాపారులు రోడ్డెక్కటం ఖాయమని హెచ్చరించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్ కుంగిపోవటమనేది రాష్ట్రంలో మొదటి ఘటన కానేకాదని కేటీఆర్ పునరుద్ఘాటిం చారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు రిపేర్లు వచ్చాయని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వాలు వాటికి మరమ్మతలు చేసి కాపాడాయి తప్పితే రేవంత్ ప్రభుత్వం మాదిరిగా వదిలిపెట్టలేదని తెలిపారు. మేడిగడ్డ లాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వా లు వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచిం చారు. పిల్లర్ల రిపేర్లు, ఇంజినీరింగ్ పరిష్కారాల దిశ గా సర్కారు కార్యాచరణ ఉండాలని అన్నారు. అంతే తప్ప ఎన్నికల సమయంలో హడావుడిగా రెండు రోజుల్లో నివేదిక రూపొందించిన ఎన్‌డీఎస్ఏ రిపోర్టు మీద ఆధారపడటం సరికాదన్నారు. ఆ సంస్థ ప్రతి నిధులు కనీసం బ్యారేజీ మీద నుంచి కిందికి దిగారా..? కనీసం ఇసుకలోకి దిగి ఒక్క శాంపిల్‌నైనా తీసుకున్నారా..? అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం, ఉద్దేశపూర్వకంగా ఆదరాబాద రాగా ఎన్‌డీఎస్ఏతో నివేదికను తయారు చేయించా రని విమర్శించారు. అందుకే ప్రభుత్వానికి సమర్పిం చాల్సిన నివేదికను మీడియాకు చేరవేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రిపోర్టుపై నమ్మకాన్ని ప్రదర్శిస్తున్న మంత్రి ఉత్తమ్‌కు.. ఈడీ, సీబీఐ దాడులపై కూడా అంతే నమ్మకముండాలి కదా..? అని ప్రశ్నించారు. అన్నదాతలను ఆదుకోవాలన్న సెన్సు, కామన్సెన్సు ప్రభుత్వానికి లేవన్నారు. రైతుల కష్టాలను చూసైనా రేవంత్ సర్కార్ తన వైఖరిని మార్చుకోవాలని కేటీఆర్ ఈ సందర్భంగా కోరారు. సమస్య ఎక్కడ ఉందో తెలుసుకుని, దాన్ని పరిష్కరించాలని సూచిం చారు. మేడిగడ్డ నుంచి వృధాగా కిందికి పోతున్న నీళ్లను ఎత్తిపోసేందుకు ఒక పంపునైనా పని చేయిం చాలని కోరారు. తమ సూచనలను పనికి రావంటే, నిపుణుల కమిటీ వేసి, దాని సలహాలనైనా పాటిం చాలని విజ్ఞప్తి చేశారు. కాఫర్ డ్యాంను నిర్మించటం ద్వారా నాలుగు నెలల్లో కుంగిన పిల్లర్లకు మరమ్మ తులు చేయాలని కోరారు. కాళేశ్వరంతోపాటు తమ ప్రభుత్వ హయాంలో ఏ విషయంలోనైనా తప్పు జరిగితే కచ్చితంగా విచారణ జరిపించాలనీ, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతే తప్ప బీఆర్ఎస్‌పై ఉన్న కక్షతో రైతులను ఇబ్బంది పెట్టొ ద్దని సూచించారు. ప్రాజెక్టుల విషయంలో తమ పార్టీ నేతల సలహాలు వద్దంటూ చెప్పిన మంత్రికి సునీల్ కనుగోలు సూచనలు మాత్రం బాగా నచ్చుతున్నా యని ఎద్దేవా చేశారు. తమకు న్యాయ స్థానాలపై నమ్మకముందనీ, కాంగ్రెస్ కుట్ర పూరితంగా వ్యవహరించే ఏ అంశాన్నైనా న్యాయపరంగానే ఎదుర్కొంటా మని స్పష్టం చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిం చతలపెట్టిన 'పాలమూరు- రంగారెడ్డి' యాత్ర కేవలం తమకు పోటీ యాత్ర మాత్రమేనని విమర్శిం చారు. బీజేపీ నేత వెదిరె శ్రీరాం భువనగిరి ఎంపీ సీటు కోసం తాపత్రయ పడుతున్నారని చెప్పారు. అందుకే ఆయన కాళేశ్వరం పై అవగాహన లేకుండా విమర్శిస్తున్నారని చురకలంటించారు.

## టీచర్ కొలువుకు వేళాయె

మొదటి పేజీ తరువాయి)..

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలలో పరీక్ష కేంద్రాలు ఉంటాయని తెలిపింది. 2023 జూలై ఒకటవ తేదీ నాటికి 18-46 ఏళ్ల మధ్య ఉన్న వారిని డీఎస్సీకి అనుమతిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, పీహెచ్‌సీలకు పదేళ్ల గరిష్ఠ వయోపరిమితి నుంచి మినహాయింపు ఉండనుంది. పరీక్షకు సంబంధించిన సిలబస్, సబ్జెక్టులవారీ పోస్టులు, రిజర్వేషన్ నిబంధనలకు సంబంధించిన సమాచార బులెటిన్ ఈ నెల 4న వెబ్‌సైట్‌లో విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. డీఎస్సీ మే 20 తర్వాత 10 రోజులపాటు ఉండే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలిసింది.

### 21 వేల ఖాళీలను గుర్తించినప్పటికీ..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు డీఎస్సీని ప్రకటించడం ఇది మూడోసారి. 2017 అక్టోబర్ 21న 8,792 పోస్టుల భర్తీకి తొలిసారి టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ) పేరుతో తొలిసారి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ తర్వాత 2023 సెప్టెంబర్ 5న 5,089 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రస్తుతం 11,062 పోస్టులతో నోటిఫికేషన్ వెలువడింది. విద్యాశాఖలో ప్రస్తుతం 21 వేల టీచర్ పోస్టుల ఖాళీలున్నాయని అధికారులు గుర్తించారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70 శాతం ఎస్‌జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయనున్నారు. మరో 30 శాతం పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. పదోన్నతులకు న్యాయ సమస్యలు అడ్డంకిగా మారడంతో పూర్తిస్థాయి నియామకాలు చేపట్టలేకపోతున్నారు.

## మోడీ సౌర సైరన్

ప్రమేయంతో అమలులోకి వచ్చే ఈ పథకం రెండు రకాల యూనిట్ల సౌర విద్యుత్ ఉత్పాదన యూనిట్లను ఖరారు చేశారు. 2 కెడబ్లు సామర్థపు సౌర శక్తి ఉత్పాదన యూనిట్‌కు కేంద్రం తరపున ఇచ్చే ఆర్థిక సాయం (సిఎఫ్‌ఎ) 60 శాతం వరకూ ఉంటుంది. కాగా 3 కిలోవాట్ల వరకే ఈ సిఎఫ్‌ఎను వర్తింపచేస్తారు. 1 కెడబ్లు సిస్టమ్‌కు రూ 30000 సబ్సిడీ ఉంటుంది. రెండు యూనిట్ల వారికి రూ 60వేలు, దీనికి మించి ఉత్పత్తి సామర్థపు సౌరశక్తి యూనిట్లకు రూ 78,000 సబ్సిడీ ఉంటుందని మంత్రి తెలిపారు. నేషనల్ పోర్టల్ ద్వారా కుటుంబాల వారు సబ్సిడీకి దరఖాస్తు చేసుకుంటే , అర్హులను ఎంపిక చేసుకుని వారి ఇండ్లపై సోలార్ టవర్స్ ఏర్పాటుకు వీలేర్పడుతుంది. ఇక సోలార్ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో సాంకేతిక సాయాన్ని కూడా ఈ పోర్టల్ అందిస్తుంది. ప్లాంట్ల ఏర్పాటుకు అవసరం అయ్యే పనిముట్లకు సంబంధించి కూడా జమానత్ లేని విధంగా తక్కువ వడ్డీతో కూడిన రుణాలు మంజూరు చేస్తారు. ఇది దాదాపు 7 శాతం వరకూ ఉంటుంది. ఈ స్కీంలో భాగంగా ప్రతి జిల్లాలో ఓ ఆదర్శ సౌర గ్రామం ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సాహం అందిస్తారు. గ్రామీణ ప్రాంతాలలో మరింత ఎక్కువ సంఖ్యలో ఇటువంటి ప్లాంట్లు ఏర్పాటుకు దీని వల్ల వీలేర్పడుతుందని మంత్రి ఈ పథకం వివరాలను తెలిపారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు అయ్యే సౌర విద్యుత్ కేంద్రాల వల్ల పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ విభాగాలు కూడా ఈ సౌరశక్తిని తగు విధంగా వాడుకునేందుకు వీలేర్పడుతుంది. ఆయా సంస్థలు కూడా తమతమ ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ల ఏర్పాట్లకు తగు విధంగా ప్రజలలో చైతన్యం కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

### అన్నదాతలకు ఎరువుల సబ్సిడీ.. డిఎపి ఎరువు ఇకపై కూడా రూ 1350కే

దేశంలోని వ్యవసాయదారులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఎరువు సబ్సిడీ నిర్ణయం కూడా తీసుకుంది. మంత్రి మండలి ఆమోదించిన వాటిలో ఖరీఫ్ సీజన్‌కు ఫాస్పేట్, పొటాసియం (పికె) ఎరువులకు రూ 24,420 కోట్ల మేర సబ్సిడీని ఖరారు చేసే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. ఇక భూసార పౌష్టికంగా వాడే డిఎపి ఇకపై కూడా క్వింటాలుకు రూ 1,350గా కొనసాగుతుంది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి ఠాకూర్ విలేకరులకు చెప్పారు. డిఎపితో పాటు ఇతరత్రా పికె ఎరువులకు కూడా ఇప్పటి ధరలే ఉంటాయి. 202425 ఖరీఫ్ పంటకాలం అంటే ఎప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకూ ఈ ధరల వర్తింపు కొనసాగుతుంది. ఇప్పుడు 50 కిలోల డిఎపి ఎరువు మార్కెట్‌లో రూ 1350కే విక్రయిస్తున్నారు. ఈ ధరలే కొనసాగుతాయి. తమ ప్రభుత్వం పూర్తిగా రైతు మిత్రత్వ పద్ధతినే పాటిస్తుందని దీనికి అనుగుణంగానే రైతులకు పొటాషియం ఇతరత్రా ఎరువులను తక్కువ ధరలకే విక్రయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066